రైతే దేశానికి ఆధారం
వ్యవసాయమే ప్రగతికి దిక్సూచి

రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

• సంపుట : 01
• సంచిక : 01
• తేది : 22-08-2026 శనివారం
• పేజీలు : 08

# ఆద్రిత

వ్యవసాయ పత్రిక
( టీ మీడియా అనుబంధం )



వ్యవసాయ సాంకేతికం | పంటల సమాచారం | వాతావరణ ముందస్తు | ప్రత్యక్ష ధరలు | పశుసంవర్ధకము | మార్కెట్ ధరలు

## పాడి రైతులకు వరం జింజువా గడ్డి..



అధునిక పాడి పరిశ్రమలో అధిక పాల దిగుబడి, పశువుల ఆరోగ్య పరిరక్షణకు అత్యుత్తమ పశుగ్రాసంగా జింజావా గడ్డి ప్రాచుర్యం పొందకంది. నెలకు ఒక కోతకు వచ్చే ఈ గడ్డి, కేవలం 30 రోజుల్లోనే మొదటి దిగుబడిని ఇస్తూ, పాడి రైతులకు ఆర్థికంగా ఎంతో ఊతమస్తోంది. కృష్ణా జిల్లా, ఘంటసాల మండలం, ఘంటసాలపాలెం గ్రామ అభ్యుదయ రైతు ఉప్పల ప్రసాదరావు, నాలుగు ఎకరాల్లో ఈ జింజావా గడ్డిన్ని సాగు చేస్తూ, తన 150 పాడి పశువులకు ఉపయోగిస్తున్నారు.



### జింజావా గడ్డి విశిష్టతలు, ప్రయోజనాలు:

- **అధిక పాల ఉత్పత్తి, పునరుత్పత్తి:** పాల ఉత్పత్తిని పెంచి, పునరుత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.
- **అధిక పోషక విలువలు:** దాదాపు 12% ప్రొటీన్, బ్రెజిల్‌లో మొలసగడ్డిని క్రాస్ చేసి అభివృద్ధి.
- **పశువుల ఇష్టత, జీర్ణశక్తి:** సన్నని ఆకులు, తక్కువ పీచుపదార్థం వల్ల జీర్ణశక్తి మెరుగ్గా ఉంటుంది.
- **చాపింగ్ అవసరం లేదు:** నేరుగా మేవవచ్చు, చాపింగ్ ఖర్చు తగ్గుతుంది.
- **కరువు నిరోధకత, అధిక దిగుబడి:** ఒక ఎకరానికి సంవత్సరానికి సుమారు 120 టన్నుల దిగుబడి వచ్చే అవకాశం.
- **బహువార్షిక పంట:** 4-5 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుంది.

### జింజావా గడ్డి సాగు పద్ధతులు:

- **భూమి తయారీ:** ఎకరానికి 10 ట్రాక్టర్ లోడ్ల పశువుల ఎరువు వేసి, దున్ని, రోటవేటర్ తో మెత్తగా చేయాలి.
- **నాటే విధానం:** కణుపులతో ముక్కలు లేదా సాలు పద్ధతిలో 8 అంగుళాల దూరంలో నాటి, 2-3 కొమ్ములు పెట్టి మట్టి కప్పాలి.
- **మొదటి పంట:** 40 రోజులకు మొదటి కోత,ఆ తర్వాత ప్రతి నెలా కోత.
- **అంతర పంట:** మొదటి కోత సమయంలో 'పిల్లి పెసర' వంటి పంట వేస్తే నేల బలం పెరిగి, గడ్డి పెరుగుదల మెరుగుపడుతుంది.
- **నీటి యాజమాన్యం:** వేసవిలో నీటి అవసరం ఎక్కువ, వర్షాకాలం, శీతాకాలంలో మంచు సహాయంతో కూడా పెరుగుతుంది.

**పాల ఉత్పత్తి పెంపు, ఖర్చుల తగ్గింపు, పశువుల ఆరోగ్య పరిరక్షణకు జింజావా గడ్డి సాగు ఒక అద్భుతమైన మార్గం.**

## ఏలూరు రైతు రాంబాబు సాగు సీక్రెట్



సాధారణంగా కూరగాయల సాగు అంటే ఖర్చులు ఎక్కువ, కష్టాలు ఎక్కువ, లాభాలు తక్కువ అనే అపోహ చాలా మంది రైతుల్లో ఉంటుంది. అయితే, ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామానికి చెందిన రైతు రాంబాబు ఈ అభిప్రాయాన్ని పూర్తిగా మార్చేశారు. గత 15 సంవత్సరాలుగా కూరగాయల సాగును నమ్ముకుని, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ, సమగ్ర యాజమాన్య విధానాలను పాటిస్తూ అద్భుతమైన లాభాలను ఆర్జిస్తున్నారు.





- మూడు ఎకరాల్లో వంగ, అరవై సెంట్లలో బెండ సాగు.
- డ్రిప్ ద్వారా నీటి, పోషక యాజమాన్యం.
- వారానికి ఒకసారి తప్పనిసరిగా మందుల పిచికారీ.
- వంగ – విజేత రకం, ప్రతి కోతకు ఎకరానికి 2-3 టన్నుల దిగుబడి.
- బెండ – అంకుర్ రకం, ఎకరానికి 6-7 క్వింటాళ్ల దిగుబడి.
- వంకాయ 60-65 రోజుల్లో, బెండకాయ 70 రోజుల్లో కోతకు వసుంది.
- ఎకరానికి దాదాపు లక్ష రూపాయల పెట్టుబడి.
- చింతలపూడి మార్కెట్లో విక్రయం – ధరలు తగ్గినా మళ్లీ పెరుగుతాయి.
- రోజుకు 300 రూపాయల కూలీతో స్థానికులకు ఉపాధి.

**శాస్త్రీయ పద్ధతులు, కష్టంతో కూడిన కృషి తోడైతే వ్యవసాయం లాభాల బాట పడుతుంది.**

## విభిన్నంగా ఆలోచించిన రైతు – పొలాల్లో తామర సాగు చేస్తూ లాభాలు



అనుకున్న స్థాయిలో దిగుబడులు రాకపోవడంతో చాలా మంది రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం కొత్త తుంగపాడులో తండ్రికొడుకులు ఎకరం పొలంలో తామరను సాగు చేస్తున్నారు. సాధారణంగా చెరువులు, కుంటల్లో సహజసిద్ధంగా పెరిగే తామరను ఇలా పొలాల్లో సాగు చేయడాన్ని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.



- వరికి ప్రత్యామ్నాయంగా వినూత్నంగా తామర సాగు.
- రంగురంగుల, ఆకర్షణీయమైన తామరలకు మంచి మార్కెట్ డిమాండ్.
- పూలు పూజలకు, ఆభరణాల అలంకరణకు, గృహ శోభకు వినియోగం.
- నీరు నిల్వ ఉండే పొలాల్లో మంచి దిగుబడి.
- తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే అవకాశం.
- యువ రైతులకు ఇది ఆదాయం, ఆవిష్కరణ, ఆత్మగౌరవం.